శనివారం
14మార్చి 2026
సంపుటి: 02 సంచిక:354
పేజీలు : 04, వెల రూ. 2రూ/
ఎడిటర్ : మజ్జి శివ కుమార్..

Published by:Vizianagaram, Visakhapatnam, Srikakulam, Parvathipuram manyam, Anakapalli, Kurnool, Alluri, Guntur, Vijayawada, East & West Godavari, Tirupathi, Hyderabad

www.prajaswamyamtelugudaily.com
స్థాపితం : 2008
RNI No. APTEL/2008/24928Postal Registration No.: VZM/22/2020-2022 Period of Renewal

# ప్రజాస్వామ్యం

తెలుగు దినపత్రిక
PRAJASWAMYAM TELUGU DAILY (ANDHRA & TELANGANA)

పోషకాహార పానీయ విభాగంలో కొత్త అడుగు




## హైకోర్టు జడ్జిగా జస్టిస్ లీసా గిల్ ప్రమాణం



2 లో

# ఆరు నెలల్లో స్థానిక సమరం

-- కేబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి సంకేతాలు
-- భేటీకి ఆరుగురు మంత్రుల గైర్హాజరు
-- మంత్రులు, అధికారుల పనితీరుపై కాన్ఫిడెన్షియల్ రిపోర్టులు



అమరావతి : రాష్ట్రంలో స్థానిక సంస్థలకు ఆరు నెలల్లో ఎన్నికలు జరగవచ్చునని తెలుస్తోంది. శుక్రవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ మేరకు సంకేతాలు ఇచ్చినట్లు సమాచారం. 'ఆర్నెళ్లలో స్థానిక సంస్థలకు ఎన్నికలు రావచ్చు. ఏ ఎన్నికైనా మనమే గెలవాలి' అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కాగా శాఖల్లో మంత్రులు, అధికారుల పనితీరుపై రహస్య నివేదికలను ఏప్రిల్ 2న ఇస్తామని, వాటి ఆధారంగా 2026-27లో పని చేయాలని మంత్రులను కోరారు. కాన్ఫిడెన్షియల్ రిపోర్టులలో నిర్దేశిత

వివరాలు 2లో..

# ఇక 24 గంటలూ షాపులు



అమరావతి : రాష్ట్రంలో షాపులు ఇక 24 గంటలు తెరచి ఉంటాయి, రోజుకు 24 గంటలు, వారానికి ఏడు రోజులు తెరిచి ఉంచడానికి రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఈ మేరకు కార్మిక శాఖ శుక్రవారం నాడు ఉత్తర్వులు జారీ చేసింది. ఆ శాఖ కార్యదర్శి ఎం.శేషగిరిబాబు జారీ చేసిన ఈ ఉత్తర్వుల ప్రకారం నాలుగు లక్షల కంటే ఎక్కువ జనాభా ఉన్న అన్ని పట్టణాలకు, నగరాలకు ఈ ఉత్తర్వులు వర్తించనున్నాయి. ఆ మేరకు 1998 చట్టంలోని పలు సెక్షన్లకు మినహాయింను ఇస్తున్నట్లు పేర్కొన్నారు. కార్మికులు వారానికి 48 పని గంటలు పనిచేయాలని, అంతకుమించి పనిచేస్తే ఓవర్‌టైమ్ వేతనం లభిస్తుందని పేర్కొన్నారు. కార్మికులు లేదా ఉద్యోగినిక వారంతపు సెలవులు మాత్రమే ఉంటాయని, నోటిఫైడ్ సెలవులకు బదులుగా పరిహార సెలవు ఇస్తారని పేర్కొన్నారు. హార్డ్ కాపీల రిజిస్టర్ల నిర్వహణ నుంచి మినహాయింపు ఇచ్చి, సాఫ్ట్ కాపీని అనుమతించనున్నట్లు వెల్లడించారు. ఉద్యోగుల రిటర్న్‌లను ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు అవకాశం కల్పించారు. రాష్ట్రంలో 20 లేదా అంతకంటే ఎక్కువ మంది కార్మికులను కలిగి ఉన్న అన్ని దుకాణాలు, వాణిజ్య సంస్థలకు జీవిత కాల నమోదు ధృవీకరణ పత్రాన్ని పొందేందుకు మరో ఉత్తర్వులుల్లో అనుమతి ఇచ్చారు. ఫాం బి ప్రకారం సంయుక్త వార్షిక రిటర్న్‌లను సమర్పించడం, కొత్తగా లైసెన్స్ నమోదు లేక పునరుద్ధరించే సమయంలో చెల్లించాల్సిన రుసుము నుంచి మిహాయింపు ఇస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఉపసంహరించుకోవాలి : సిఐటియు డిమాండదుకాణాలు, వాణిజ్య సంస్థలు రోజుకు 24 గంటలు తెరిచి ఉంచవచ్చని, ఆ మేరకు కార్మికులకు పని చేసేందుకు అనుమతి ఇస్తూ కార్మిక శాఖ జారీ చేసిన ఉత్తర్వులను వెంటనే ఉపసంహరించుకోవాలని సిఐటియు రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ ఉత్తర్వులు కార్మికులపై తీవ్ర ప్రభావం చూపిస్తాయని సిఐటియు రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎ.వి నాగేశ్వరరావు, సిహెచ్.సరసింగరావులు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వం ఇటువంటి ముఖ్యమైన అంశాలపై కనీసం కార్మిక సంఘాలతో చర్చించకుండా ఏకపక్షంగా

వివరాలు 2లో..

## ఇరాన్‌లో 200కు పైగా

# లక్ష్యాలపై ఇజ్రాయెల్ దాడి

- బాలిస్టిక్ క్షిపణి లాంచర్లు, రక్షణ వ్యవస్థలు,
- ఆయుధ ఉత్పత్తి ప్రదేశాలే లక్ష్యంగా ఐడీఎఫ్ బాంబుల వర్షం
- టెహ్రాన్ ర్యాలీలో బ్లాస్ట్.. ఒక మహిళ మృతి
- కరాజ్‌లోనూ అనేక పేలుళ్లు .. బాంబులేసిన ఫైటర్ జెట్లు
- లెబనాన్‌లో 687 మంది మృతి






## భాజపా వచ్చాకే ఈశాన్యంలో శాంతి: మోదీ

గువాహటి: ఈశాన్య రాష్ట్రాల్లో ఒకప్పుడు బాంబు పేలుళ్లు, తుపాకీ కాల్పుల మోతలు వినిపించేవని, భాజపా-ఎన్డీయే డబుల్ ఇంజిన్ ప్రభుత్వాలు వచ్చాక శాంతి నెలకొందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. శుక్రవారం అస్సాంలో వివిధ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. దాదాపు రూ.24,250 కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించారు. తొలుత కోక్రాఝూర్ జిల్లాలో భాజపా ఏర్పాటు చేసిన బహిరంగ సభను ఉద్దేశించి గువాహటి నుంచి వర్చువల్‌గా ప్రసంగించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌పై మోదీ విరుచుకుపడ్డారు. దశాబ్దాలుగా ఆ పార్టీ ఈశాన్య రాష్ట్రాలను మోసం చేసిందని ఆరోపించారు. రానున్న

వివరాలు 2లో..

## సిఇసి జ్ఞానేష్ కుమార్‌పై అభిశంసన

-- ఉభయసభల్లో తీర్మానం నోటీసు



2 లో

# మంచి పనికి.. అడ్డుపడకండి!




మూసీ గట్టున మూడు నెలలు ఉండగలరా?
విపక్షాలకు సీఎం రేవంత్‌రెడ్డి సవాల్
మూసీ ప్రక్షాళనను అడ్డుకుంటే చరిత్ర క్షమించదు
మూసీ ఇన్సైట్స్ పేరిట పవర్ పాయింట్ ప్రజెంటేషన్

హైదరాబాద్, సిటీబ్యూరో మార్చి 13 (విజయక్రాంతి): మూసీ అంటే కేవలం మురుగు కాల్వ కాదు.. అది భాగ్యనగరానికి శాపంలా మారిన ఒక విషాదం అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఆ మురికిని ప్రక్షాళన చేసి నగరానికి పునర్వైభవం తీసుకురావాలన్న మా సంక ల్పాన్ని ఎవరూ అడ్డుకోవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. మూసీ పరివాహక ప్రాం తంలోని బాధితుల పట్ల ప్రభుత్వం అత్యంత మానవతా దృక్పథంతో ఉంద ని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు'మేం ఎవరి ఆస్తులూ గుంజుకోవడం లేదు. పేదవాళ్ల ను నిరాశ్రయులను చేయాలని మేం అనుకోవడం లేదు. పేదలు మాకు శత్రువులు కాదు. వారితో శత్రుత్వం పెంచు కుంటే ఎవ రైనా మళ్లీ అధికారంలోకి వస్తారా?.. బాధితులకు ఇచ్చే పరిహా రంపై సూచనలు చేయండి. మూసీ జన

వివరాలు 2లో..

## నెయ్యి తనిఖీల్లో పాటిస్తున్న జాగ్రత్తలేంటి



2 లో

## 16 నుంచి ఒంటిపూట బడులు



2 లో

# లక్ష కోట్లతో 'ఆర్థిక స్థిరీకరణ నిధి'

నిధితో బాహ్య సంక్షోభాల నుంచి
దేశానికి ఆర్థిక భరోసా
కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్
లోక్‌సభ వేదికగా ప్రకటన



న్యూఢిల్లీ, మార్చి 13: ప్రపంచవ్యాప్తంగా తలెత్తే అనూహ్యమైన ఆర్థిక సంక్షోభాలు భారతదేశాన్ని ప్రభావితం చేయకూడదనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం రూ.లక్ష కోట్ల నిధులతో 'ఆర్థిక స్థిరీకరణ నిధి' ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ఈ నిధి కోసం ప్రస్తుత అనుబంధ పద్దుల్లో సుమారు 57,381 కోట్ల కేటాయించామని మంత్రి వివరించారు. మిగిలిన మొత్తాన్ని వివిధ శాఖల్లో పొదుపు చేసి సమకూరుస్తామని చెప్పారు. లోక్‌సభ

వివరాలు 2లో..

# చమురు, ఎల్పీజీ నిల్వల కొరత లేదు!

## భారత ప్రభుత్వ కీలక ప్రకటన



న్యూఢిల్లీ, మార్చి 13: దేశంలో చమురు, ఎల్పీజీ నిల్వలకు ఎలాంటి కొరత లేదని కేంద్ర ప్రభుత్వం శుక్రవారం లోక్‌సభ వేదికగా స్పష్టమైన ప్రకటన చేసింది. చమురు ధరల నియంత్రణ, సరఫరా తలెత్తే ఆటంకాలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని తెలిపింది. ఎలాంటి పరిస్థితులైనా ఎందుర్కొంటామని స్పష్టం చేసింది. ఈ మేరకు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ..పెట్రోల్, డీజిల్, కిరోసిన్, విమాన ఇంధన నిల్వలు తగినంతగా అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. ఎల్పీజీ కొరత వార్తలను పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి తోసిపుచ్చారు. దేశీయంగా ఎల్పీజీ ఉత్పత్తిని 28 శాతం పెంచినట్లు వివరించారు. ఎల్పీజీ కోసం పశ్చిమాసియాపై ఆధారపడటాన్ని తగ్గించామని, ఇతర దేశాల నుంచి ఎల్పీజీ

వివరాలు 2లో..

ప్రజాస్వామ్యం
తెలుగు దినపత్రిక
శనివారం14 మార్చి 2026

## హైకోర్టు జడ్జిగా జస్టిస్ లీసా గిల్ ప్రమాణం

అమరావతి : హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ లీసా గిల్ శుక్రవారం ప్రమాణం చేశారు. హైకోర్టులోని మొదటి కోర్టు హాల్లో చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ఆమెతో ప్రమాణం చేయించారు. తొలుత జస్టిస్ లీసా గిల్ బదిలీకి సంబంధించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జారీ చేసిన ఉత్తర్వులను హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ పార్థసారథి చదివి వినిపించారు. పంజాబ్, హర్యానా హైకోర్టు నుంచి ఆమెను రాష్ట్ర హైకోర్టుకు బదిలీ చేయాలని సుప్రీంకోర్టు కొలీజియం.. కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. ఈ బదిలీకి రాష్ట్రపతి ఆమోద ముద్ర వేశారు. సీనియార్టీ ప్రకారం ఆమె రాష్ట్ర హైకోర్టులో రెండోస్థానంలో ఉన్నారు. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ఏప్రిల్ 24న పదవీ విరమణ చేయనున్నారు. ప్రధాన న్యాయమూర్తి పదవికి ఖాళీ అవ్వగానే ఆమె రాష్ట్ర హైకోర్టు సిజెగా బాధ్యతలు చేపడతారు. రాష్ట్ర హైకోర్టు మొదటి మహిళా ప్రధాన న్యాయమూర్తి కానున్నారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆమె కుటుంబ సభ్యులు, న్యాయాధికారులు, న్యాయవాదులు హాజరయ్యారు.

## ఆరు నెలల్లో స్థానిక సమరం

మొదటి పేజి తరువాయి

లక్ష్యాలు సాధించడం, ఫైళ్ల క్లియరెన్స్, కేంద్ర నిధుల వినియోగం, పథకాల అమలు వంటి అంశాలు ఉంటాయని తెలిపారు. కాగా కేబినెట్ భేటీకి ఆరుగురు మంత్రులు వివిధ కారణాలతో గైర్హాజరయ్యారు. ఆరోగ్య సమస్యలతో గొట్టిపాటి రవి. వంగలపూడి అనిత, టిజి భరత్, కుటుంబ కారణాలతో ఎన్ఎండి ఫరూక్, జనసేన ఆవిర్భావ సభల నిర్వహణలో బిజీగా ఉండటం వలన డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్, నాదెండ్ల మనోహర్ కేబినెట్‌కు రాలేదు. మంత్రిమండలిలో అంతర్గతంగా మరికొన్ని నిర్ణయాలు చేసినట్లు తెలిసింది. మార్చి 16 న అన్ని జిల్లాల్లో పొట్టి శ్రీరాములు జయంతి నిర్వహించాలని కూడా కేబినెట్ నిర్ణయించింది. ఈ కార్యక్రమం కోసం మంత్రి సవిత ఆధ్వర్యంలో కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేయనున్నారు. వంట గ్యాస్ సమస్యపైనా మంత్రివర్గంలో చర్చ జరిగినట్లు తెలిసింది. రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ.. గ్యాస్ సమస్య తీవ్రంగా కనిపిస్తోందని, గ్యాస్ లేని పక్షంలో ఇండక్షన్ స్టవ్ లు కొంటున్నారన్నారని ఆయన ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చినట్లు సమాచారం. అయితే చేసిన పనిని మీడియా కు చెప్పుకోవడంలో విఫలమవుతున్నారంటూ మంత్రులపై ముఖ్యమంత్రి అసహనం వెలిబుచ్చారు. ఇప్పటివరకు ప్రభుత్వాన్ని స్థిరత్వానికి తీసుకొచ్చామని, ఇక టేక్ ఆఫ్ చేయాలని ఆయన అన్నారు.

గ్రామ పంచాయితీల మాదిరిగానే జలవనరుల శాఖ పన్నులు

జనవనరులపై చర్చ సందర్భంగా సాగు నీరు, పారిశ్రామిక అవసరాలకు వినియోగించే నీటిపై పన్నుల అంశం కూడా చర్చకు వచ్చినట్లు తెలిసింది. గ్రామ పంచాయితీల మాదిరిగానే జలవనరుల శాఖ కూడాలక్ష్యంగా ఏప్రియల్ 1 నుంచి 90 రోజుల పాటు జలధార కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించారు. అలాగే మే 15 నుంచి కాల్వలకు నీరు విడుదల చేయాలని, ఇందుకు మంత్రులు రైతులను సమాయత్తం చేయాలని ముఖ్యమంరతి చంద్రబాబు సూచించారు. వెలుగొండ ఫేజ్ -1 ను ఈ ఏడాది జూన్ నాటికి పూర్తి చేయాలని, కష్టా కరకట్ట బలహీనంగా ఉన్న ప్రాంతాల్లో పటిష్ట పర్చాలని నిర్దేశించారు.

## పోషకాహార పానీయ విభాగంలో కొత్త అడుగు

న్యూ ఢిల్లీ, మార్చి 13: రస్నా వేసవి సీజన్‌ను లక్ష్యంగా చేసుకుని రస్నా న్యూట్రీం అనే కొత్త పోషకాహార పానీయ కాన్సన్ట్రేట్‌ను మార్కెట్‌లో ప్రవేశపెట్టింది. సంప్రదా య రుచితో పాటు విటమిన్లు, ఖనిజాలు కలిగిన ఈ ఉత్పత్తి ద్వారా కంపెనీ 15 నుంచి 20 శాతం వార్షిక వృద్ధిని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం కాన్సన్ట్రేట్ మార్కెట్‌లో 70 శాతానికి పైగా వాటా కలిగిన రస్నా, సెమీ అర్బన్ మరియు గ్రామీణ ప్రాంతాల్లో పంపిణీ వ్యవస్థను మరింత బ లోపేతం చేస్తోంది. ఈ ఉత్పత్తి 32 గ్లాస్ ప్యాక్స్, ఇన్‌స్టా న్యూ ట్రీం 500 గ్రాముల ప్యాక్స్‌తో అందుబాటులో ఉంటుంది.వీటిలో పిల్ల లకు ఆకర్షణీయంగా ఉండే 'ప్రాంకీస్' అనే టాయ్స్‌ను కూ డా అందిస్తున్నారు. ఈ సమ్మర్ క్యాంపెయిన్‌కు నటి రకూల్ ప్రీత్‌సింగ్ బ్రాండ్ అం బాసడర్‌గా వ్యవహరిస్తుండగా, కంపెనీ చైర్మన్ పిరూజ్ ఖంబట్టా కుమారుడు అరీజ్ ఖంబాట్టా ప్రకటనలో కనిపిస్తున్నారు. కంపెనీ చైర్మన్ పిరూజ్ ఖం బాట్టా మాట్లాడుతూ, భారతీయ పండ్లతో తయారీ చేసి 60కిపైగా దేశాలకు ఎగుమతి చేస్తున్నామని తెలిపారు.రస్నా 2026 సమ్మ ర్ ప్రచారంలో భాగంగా ఇండియన్ ప్రీమియల్ లీగ్ మ్యాచ్‌ల సమయంలో, డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు, టెలివిజన్ ద్వారా విస్తృతంగా ప్రచారం చేపడుతోంది.రస్నా ప్రైవేట్ లిమిటెడ్ భారతదేశంలో 12 తయారీ యూనిట్లు, 26 డిపోలు, 200 సూపర్ స్టాకిస్టులు, 5,000 స్టాకిస్టులు, 900 సేల్స్ సిబ్బందితో 18 లక్షల రిటైల్ అవుట్లెట్లను కవర్ చేస్తోంది. ఐఎస్ఓ, హెచ్ఏసీసీపీ, హెచ్ఏఎల్ఏఎల్, ఎఫ్ఎస్ఎస్ఏఐ సర్టిఫికేషన్లు కలిగిన ఈ సంస్థ ప్రస్తుతం 60కిపైగా దేశాల్లో ఉత్పత్తులను విక్రయిస్తోంది.

## ఇక 24 గంటలూ షాపులు

మొదటి పేజి తరువాయి

వ్యవహరించడం సరైంది కాదన్నారు. ఇప్పటికే షాపులు, సంస్థలలో పనిచేసే కార్మికుల పని గంటలను 8 నుండి 10కి పెంచిందని తెలిపారు. అదే సమయంలో వారానికి 48 గంటలు పనిచేస్తే సరిపోతుందని తెలిపిందన్నారు. కానీ 10 గంటలు పని చేస్తే అదనంగా ఒకరోజు సెలవు వస్తుందని మాత్రం ఎక్కడా పేర్కొనలేదని చెప్పారు. షాపుల్లో కార్మికులు రోజుకు 10 నుండి 12 గంటలు డబుల్ ఓటీ లేకుండా పనిచేస్తున్నారని తెలిపారు. 24 గంటలూ సంస్థలు, షాపులు తెరిచిఉన్నట్లయితే 8 గంటల పని విధానం ప్రకారం మూడు షిఫ్టులు ఉండాల్సి ఉందన్నారు. ఇప్పుడు కనీసం ఆ పద్ధతిని కూడా పేర్కొనకుండా పని చేయమనడం కార్మికులను కట్టుబానిసలుగా మార్చడానికేనన్నారు. 48 గంటలు దాటితే ఓటీకి అర్హత ఉంటుందని చెప్పడం కార్మికులను మోసపుచ్చడమేనని తెలిపారు. షాపులు, సంస్థలకు రిజిస్ట్రేషన్ రెన్యువల్స్ లేకుండా కేవలం ఒకసారి రిజిస్ట్రేషన్ చేసుకుంటేచాలని చెప్పడం కూడా కార్మిక చట్టాలు పాటించని యజమానులను రక్షించడానికేనని పేర్కొన్నారు.

# ఇరాన్‌లో 200కు పైగా లక్ష్యాలపై ఇజ్రాయెల్ దాడి

టెహ్రాన్, మార్చి 13: ఇరాన్ అంతటా 200 కంటే ఎక్కువ లక్ష్యాలను ఢీకొట్టినట్లు ఇజ్రాయెల్ తెలిపింది. రాజధానిలో భారీ దాడులు చేశామని పేర్కొంది. పశ్చిమ, మధ్య ఇరాన్‌లోని 200 కంటే ఎక్కువ లక్ష్యాలపై ఐడీఎఫ్ దాడులు నిర్వహించింది. బాలిస్టిక్ క్షిపణి లాంచర్లు, రక్షణ వ్యవస్థలు, ఆయుధ ఉత్పత్తి ప్రదేశాలను ఢీకొట్టిందని ఇజ్రాయెల్ రక్షణ దళాలు తెలిపాయి. అసోసియేటెడ్ ప్రెస్ నివేదించిన ప్రకారం..ఖుద్స్ దినోత్సవ ర్యాలీలకు ముందు టెహ్రాన్‌లో భారీ వైమానిక దాడులు జరిగాయి. ఇజ్రాయెల్ వైమానిక దళం టెహ్రాన్‌లోని విస్తృతమైన వైమానిక దాడులను కొత్తగా ప్రారంభించింద ని ఇజ్రాయెల్ రక్షణ దళాలు (ఐడీఎఫ్) తెలిపాయి. ఇరాన్ పాలనకు సంబంధించిన మౌలిక సదుపాయాల ప్రదేశాలను లక్ష్యంగా చేసుకుని ఈ దాడులు జరిగాయని సైన్యం తెలిపింది. ఇరాన్‌లోని కరాజ్‌లో అనేక పేలుళ్లు జరిగాయి. ఫైటర్ జెట్లు బాంబులతో విరుచుకుపడ్డాయి. ఈ పేలుళ్లు టెహ్రాన్‌కు పశ్చిమాన ఉన్న కరాజ్‌లో జరిగాయని ఇరాన్ రాష్ట్ర మీడియా పేర్కొందిఅయితే ఈ దాడులకు ముందే టెహ్రాన్ ప్రాంతంలోని అనేక ప్రాంతాలలో నివసించేవారికి ఇజ్రాయెల్ సైన్యం 'అత్యవసర హెచ్చరిక' జారీచేసింది. ప్రణాళికాబద్ధమైన వైమానిక దాడులకు ముందు వారిని సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని కోరింది. ఇరాన్ సైనిక, మౌలిక సదుపాయాలపై మరికొద్ది గంటల్లో ఇజ్రాయెల్ సైన్యం దాడి చేస్తుందని టెహ్రాన్ పౌరులను ఐడీఎఫ్ పర్షియన్ భాషా ప్రతినిధి, లెఫ్టినెంట్ కల్నల్ (రెస్) కమల్ పెన్హాసి హెచ్చరించారు. టెహ్రాన్, షిరాజ్, అహ్వాజ్ ప్రదేశాలపై ఐడీఎఫ్ దాడులు చేసినట్లు తెలిపింది. ఇజ్రాయెల్ సైన్యం గురువారం టెహ్రాన్, షిరాజ్, అహ్వాజ్‌ల్లో ఇరాన్ పాలన, మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుని అనేక దాడులను పూర్తి చేసిందని తెలిపింది. పాలన వ్యవస్థలు, సామర్థ్యాలకు తీవ్ర నష్టం కలిగించే ప్రయత్నాలలో భాగంగా మిలిటరీ ఇంటెలిజెన్స్ మార్గదర్శకత్వంతో ఈ దాడులు జరిగాయి.షిరాజ్‌లో బాలిస్టిక్ క్షిపణుల ఉత్పత్తి, నిల్వ కోసం ఉపయోగించే భూగర్భ స్థావరాన్ని ఇజ్రాయెల్ విమానం ఢీకొట్టింది. టెహ్రాన్‌లో యుద్ధ పరికరాలు, వాయు రక్షణ వ్యవస్థలు, బాలిస్టిక్ క్షిపణి భాగాలను ఉత్పత్తి చేయడానికి ఉపయోగించే సౌకర్యాలతో పాటు, వైమానిక రక్షణ శ్రేణి స్థావరాలు, కేంద్ర స్థావరాన్ని లక్ష్యంగా చేసుకున్నట్లు సైన్యం తెలిపింది.లెబనాన్‌లో 687 మంది మృతియూఎస్ ఇరాన్ మధ్య జరుగుతున్న యుద్ధం వల్ల ఆయా దేశాల్లో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. లెబనాన్‌లో రోజురోజుకూ ఇజ్రాయెల్ సైన్యం దాడులు విస్తరిస్తున్నాయి. దీంతో లెబనాన్‌లో ప్రాణనష్టం పెరిగింది. లెబనాన్‌లో మృతుల సంఖ్య 687కి చేరింది. దాదాపు 1,850 మంది గాయపడ్డారు. ఈ దేశ దక్షిణ ప్రాంతంలో పోరాటం తీవ్రమవుతోంది. ఇజ్రాయెల్ రక్షణ దళాలు దక్షిణ ప్రాంతాల్లోని అదనపు గ్రామాలకు తరలింపులను ఆదేశించిన తర్వాత దాదాపు పది లక్షల మంది నివాసితులు నిరాశ్రయులయ్యారుతరలింపు ఆదేశాలు విస్తరించడం వల్ల మానవతా సంక్షోభం మరింత తీవ్రమైంది. వేలాది మంది తమ ఇళ్లను వదిలి సురక్షిత ప్రాంతాలకు పోవాల్సి వచ్చింది. దీంతో క్షేత్రస్థాయిలో పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారుతున్నాయి. మరోపక్క లెబనాన్ రాజధాని అయిన బీరుట్‌లో హిజ్బుల్లా కార్యకర్తలపై దాడి చేసినట్లు ఇజ్రాయెల్ దళాలు తెలిపాయి. ఈ మేరకు ఇజ్రాయెల్ రక్షణ దళాలు (ఐడీఎఫ్) ఒక సంక్షిప్త ప్రకటనలో ఆపరేషన్‌ను ధృవీకరించాయిటెహ్రాన్ ర్యాలీలో బ్లాస్ట్.. ఒక మహిళ మృతియూఎస్ -ఇజ్రాయెల్-, ఇరాన్ యుద్ధం వల్ల పశ్చిమాసియా ప్రాంతాల్లో తీవ్ర ఉద్రిక్తతలు మరింత ఉధృతం అవుతున్నాయి. 14వ రోజైన శుక్రవారం కూడా వైమానిక దాడులు జరిగాయి. ఇరాన్ రాజధాని అయిన టెహ్రాన్‌లో ప్రభుత్వానికి మద్దతుగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ సమీపంలో ఒక పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ఒక మహిళ మృతి చెందింది. ఇరాన్ రాజధానిలో నిర్వహిస్తున్న భారీ ప్రదర్శనకు సమీపంలో పేలుళ్లు సంభవించిన తర్వాత ఆ మహిళ గాయాలతో మరణించినట్లు సమాచారం. ఇరాన్‌లోని మరో నగరం ఖజ్విన్‌లోనూ భారీ పేలుడు సంభవించింది. ప్రభుత్వ అనుకూల ర్యాలీ కోసం వేలాది మంది గుమిగూడడంతో తీవ్ర ఉద్రిక్తతల మధ్య ఈ దాడి జరిగిందినగరం అంతటా అనేక పేలుళ్లు సంభవించాయి. ఈ దాడులు ఎవరు చేశారనే విషయం తెలియలేదు. అయితే ఖజ్విన్, టెహ్రాన్‌లో పేలుళ్లు జరుపుతామని ఇజ్రాయెల్ ముందే హెచ్చరించింది. మరోవైపు దాడులు జరుగుతున్నప్పటికీ వేలాది మంది పౌరులు టెహ్రాన్ వీధుల్లోకి వచ్చి ఇజ్రాయెల్, అమెరికాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# మంచి పనికి.. అడ్డుపడకండి!

మొదటి పేజి తరువాయి

ఆందోళన్ సంఘంతో మాట్లాడి ఇండ్లు, స్కూళ్ల నిర్మాణంతో పాటు ఉపాధి కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారగాంధీ సరోవర్ ప్రాజెక్టును అడ్డుకుంటున్న వారు ఒక్క మూడు నెలలు అక్కడ నివసించగలరా అని ముఖ్యమంత్రి ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. శుక్రవారం హోటల్ తాజ్ కృష్ణలో మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జరిగిన మూసీ ఇన్వైట్స్ కార్యక్రమంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. మూసీ నది గత వైభవం, ప్రస్తుత దుస్థితి, భవిష్యత్తులో అది ఎలా మారబోతుందో దృశ్యరూపంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా, రాజకీయ లబ్ధికోసం బీఆర్ఎస్, బీజేపీ నేతలు అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆయన నిప్పులు చెరిగారు.అధికారమంటే ఆధిపత్యం కాదు, ప్రజలకు కాపలాదారుగా ఉండటమేనని తమ ప్రభుత్వం నమ్ముతుందని రేవంత్‌రెడ్డి స్పష్టంచేశారు. గోదావరి జలాలు 20 టీఎంసీలను మూసీకి తరలించే పనులు చేపట్టామని, మూసీలో నిరంతరం 2.5 టీఎంసీల గోదావరి జలాలు ప్రవహించేలా చర్యలు తీసుకుంటున్నామని సీఎం రేవంత్ అన్నారు. మిగతా 17.5 టీఎంసీల గోదావరి జలాలతో హైదరాబాద్ ప్రజల దాహార్తి తీర్చేయత్నం చేస్తున్నామని సీఎం తెలిపారు. రాక్షసుల వల్ల ఆగదు.లోకకళ్యాణం కోసం చేసే యజ్ఞాలను రాక్షసులు భగ్నం చేయాలని చూసినా అవి ఆగవని, సుబాహు మారీచుల లాంటి వారు అడ్డుపడినా మూసీ ప్రక్షాళన ఆగదని హెచ్చరించారు. వంద ఏళ్ల తర్వాతి తరాలు మనల్ని చూసి గర్వపడాలని.. అప్పుడు నిజాం పాలకులు చేసిన దానికి మనం ఇప్పుడు అనుభవిస్తున్నామని, ఇప్పుడు మనం అభివృద్ధి చేయకపోతే భవిష్యత్తు తరాలు మనల్ని క్షమించవని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.ఈ చారిత్రాత్మక మార్పుకు తాను సారథ్యం వహించడానికి సిద్ధంగా ఉన్నానని, అడ్డంకులు సృష్టించే వారిని ప్రజలే నిలదీయాలని కోరారు. పవర్ పాయింట్ కార్యక్రమానికి పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, విదేశీ దౌత్యవేత్తలు, వాణిజ్య దిగ్గజాలు, పర్యావరణ నిపుణులు హాజరయ్యారు. వారంతా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని అభినందించారుగాంధీ సరోవర్ కేంద్రం సానుకూలత..మూసీ పునరుజ్జీవనంలో భాగంగా చేపట్టనున్న అత్యంత ప్రతిష్టాత్మకమైన గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు కేంద్రం నుంచి అపూర్వమైన సానుకూల స్పందన లభించిందని సీఎం వెల్లడించారు. అక్కడ ప్రస్తుతం అగ్నివీర్ శిక్షణ జరుగుతున్నప్పటికీ, హైదరాబాద్ నగరం కోసం ఆ క్యాంపును వేరే చోటికి మార్చి, 100 ఎకరాలకు పైగా భూమిని ఇచ్చేందుకు కేంద్ర రక్షణ శాఖ మంత్రి సిద్ధమయ్యారని తెలిపారు.కేంద్రం అంతలా సహకరిస్తుంటే, పదేళ్లు పాలించిన ఇక్కడి స్థానిక నేతలు మాత్రం ప్రాజెక్టుపై విషం చిమ్మడం విడ్డూరమని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా రక్షణ శాఖకు సీఎం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వందఏళ్ల క్రితం 1908 వరదల సమయంలో నిజాం పాలకులు మోక్షగుండం విశ్వేశ్వరయ్య సూచనలతో హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్ నిర్మించారని, ఆనాడు ఎంతో విశాలంగా ఉన్న మూసీని గత పాలకులు అడ్డగోలు నిర్మాణాలతో కుంచించుకుపోయేలా చేశారని సీఎం విమర్శించారునది మధ్యలో ఎస్టీపీ పైపులైన్లు కట్టి, మురుగు నీరు సాఫీగా వెళ్లకుండా అడ్డుకట్ట వేశారని, దానివల్ల కొద్దిపాటి వర్షం రాగానే కాలనీలు మునిగిపోతున్నాయని ఆయన వివరించారు. మూసీ నీళ్లు కేవలం మురికిగా లేవని, అందులో కలిసే కాలుష్యాలవల్ల నీరు విషంగా మారిందని, ఆ విషపు నీళ్లతో పండించిన పంటలు తిని నల్లగొండ ప్రజలు రోగాలబారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారునైట్ ఎకానమీ..మూసీ నది మధ్య నుంచి ఇరువైపులా 100 మీటర్ల చొప్పున మొత్తం 200 మీటర్ల వెడల్పుతో బృహత్ కారిడార్‌ను అభివృద్ధి చేయబోతున్నట్లు రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న సాంకేతిక విప్లవాన్ని మనం ఆమోదించాలని, ఏఐ వంటి సాంకేతికత వల్ల వైట్‌కాలర్ ఉద్యోగాలు తగ్గిపోతున్న తరుణంలో, మూసీ ప్రాజెక్టు ద్వారా లక్షలాది మందికి బ్లూ కాలర్ ఉద్యోగాలను, పర్యాటక రంగంలో ఉపాధిని సృష్టిస్తామన్నారులండ న్‌లోని థేమ్స్ నది, దక్షిణ కొరియాలోని సియోల్ రివర్‌ఫ్రంట్ తరహాలో మూసీని తీర్చిదిద్దుతామని, రాత్రి వేళల్లో కూడా నగరం కళకళలాడేలా నైట్ ఎకానమీని ప్రోత్సహిస్తామని చెప్పారు. చార్మినార్ చుట్టూ స్పెషల్ ఎకనామిక్ జోన్ తరహాలో అభివృద్ధి చేసి, హైదరాబాద్‌ను ప్రపంచ పర్యాటక ప టంలో అగ్రస్థానంలో నిలబెడతామన్నారు. బాపూ ఘాట్ వంటి చారిత్రక ప్రదేశాలకు పూర్వవైభవం తెస్తామని, ఎవరికో నష్టం కలిగిం చాలన్నది తమ ఉ ద్దేశం కాదని, పేదలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే తమ లక్ష్య మని సీఎం స్పష్టం చేశారుకంటైనర్ హౌస్ ఇస్తా.. ఉండి చూస్తారాప్రస్తుతం మూసీ చుట్టుపక్కల నివసిస్తున్న పేదలు దోమలు, భరించలేని దుర్వాసన, విషపూరిత వ్యర్థాల మధ్య ఎలా మగ్గుతున్నారో మూసీ ప్రక్షాళనను అడ్డుకుంటున్న వారికి తెలుసా?, ప్రజల్ని ఆందోళనకు గురిచేసేలా కొంతమంది ఉద్దేశపూర్వకంగా, మరికొందరు అసంపూర్ణ సమాచారంతో అర్ధసత్యాలను ప్రచారం చేస్తున్నారు. ఏసీ గదుల్లో కూర్చుని రాజకీయాలు చేసేవారు తమ కుటుంబసభ్యులతో కలిసి ఒక్క మూడునెలలు అక్కడ ఉండండిమీకు ఇబ్బంది అయితే ప్రభుత్వం తరపున అన్ని వసతులతో కూడిన కంటైనర్ హౌస్ ఇస్తాను. అప్పుడు తెలుస్తుంది అక్కడి ప్రజల ఆవేదన ఏంటో. మీ రాజకీయ స్వార్థం కోసం పేదల జీవితాలతో, వారి పిల్లల భవిష్యత్తుతో చెలగాటమాడకండి. గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు కేవలం రూ. 200 కోట్లు కేటాయిస్తే, దానిని రూ. 500 కోట్లు అంటూ తప్పుడు ప్రచారం చేయడం విచారకరం.

## సిఇసి జ్ఞానేష్ కుమార్‌పై అభిశంసన

న్యూఢిల్లీ : ఎన్నికల ప్రక్రియలో విశ్వసనీయత కోల్పోయిన ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను తొలగించాలంటూ 'ఇండియా' బ్లాక్ పార్టీలు అభిశంసన తీర్మానాన్ని పార్లమెంటు ముందుకు తెచ్చాయి. శుక్రవారం తీర్మానం నోటీసును పార్లమెంటు ఉభయ సభల్లోనూ ప్రతిపక్ష నేతలు ప్రవేశపెట్టారు. తీర్మానం నోటీసుపై 193 మంది ఎంపిలు సంతకాలు చేశారు. వీరిలో 130 మంది లోక్‌సభ, 63 మంది రాజ్యసభ ఎంపిలు ఉన్నారు. ఈ తీర్మానానికి సంబంధించి తృణమూల్ కాంగ్రెస్ ఇచ్చిన నోటీసు లోక్‌సభ సెక్రటేరియట్‌కు అందిందని, నోటీసు పరిశీలన ప్రక్రియ త్వరలోనే ప్రారంభమవుతుందని సంబంధిత వర్గాలు తెలిపాయి. 'ఇండియా' బ్లాక్‌కి దూరంగా ఉంటున్న ఆమ్ ఆద్మీ పార్టీ సైతం తీర్మానం నోటీసుపై సంతకాలు చేసింది. పలువురు ఇండిపెండెంట్ ఎంపిలు కూడా ఇందులో ఉన్నారు. ఎన్నికల ప్రధాన కమిషనర్‌ను తొలగించడానికి నోటీసు ఇవ్వడం భారత పార్లమెంటు చరిత్రలో ఇదే మొదటిసా10 పేజీల నోటీస10 పేజీల నోటీసులో జ్ఞానేష్ కుమార్‌పై ప్రతిపక్షం అనేక ఆరోపణలు లేవనెత్తింది. ఆయన తన అధికారాలను పక్షపాతంతో, వివక్షతతో దుర్వినియోగం చేస్తున్నారని, రీతిలో భారీగా ఓట్ల రిగ్గింగ్‌కు కారణమవుతున్నారని, బిజెపికి రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నిస్తున్నారని ఆయా పార్టీలు పేర్కొన్నాయి. ప్రతిపక్షాలను, ఆ పార్టీల నాయకులను అవమానిస్తున్నారని, రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి పక్షపాత నిర్ణయాలు తీసుకుంటున్నారని, అనుచిత ప్రవర్తన రుజువైందని, ఎన్నికల అవకతవకలపై విచారణను ఉద్దేశపూర్వకంగా అడ్డుకుంటున్నారని, సామూహికంగా ఓటుహక్కును రద్దుచేశారని ప్రతిపక్షాలు పేర్కొన్నాయి. బిజెపితోపాటు కొన్ని పార్టీలకు అనుకూలంగా పక్షపాత వైఖరిని ప్రదర్శిస్తున్నారని కూడా నోటీసులో తెలిపాయి.

# భాజపా వచ్చాకే ఈశాన్యంలో శాంతి: మోదీ

మొదటి పేజి తరువాయి

ఎన్నికల్లో కాంగ్రెస్‌ను శిక్షించాలని పిలుపునిచ్చారు. స్థానికుల భూములను చొరబాటుదారులకు కట్టబెట్టడం ద్వారా దేశ భద్రతను కాంగ్రెస్ ప్రమాదంలోకి నెట్టిందని విమర్శించారు. గువాహటిలో జరిగిన కార్యక్రమంలో తేయాకు తోటల్లో పనిచేసే కార్మిక కుటుంబాలకు మోదీ భూమి పట్టాలు అందజేశారు.

## నెయ్యి తనిఖీల్లో పాటిస్తున్న జాగ్రత్తలేంటి

తిరుపతి : నెయ్యి అక్రమాల్లో చోటు చేసుకున్న అంశాలపైన విచారణను ఏకసభ్య కమిషన్ రిటైర్డ్ ఐఎఎస్ దినేష్‌కుమార్ శుక్రవారమూ కొనసాగించారు. మార్కెటింగ్ విభాగంలోని రికార్డులను తీసుకొచ్చి క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనంతరం మార్కెటింగ్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఉమాశంకర్‌ను రెండు గంటలపాటు విచారించారు. ప్రస్తుతం తిరుమలకు వస్తున్న నెయ్యిని ఏ విధంగా తనిఖీ చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. గతంలోనూ (2019నుంచి) ప్రస్తుతం చేస్తున్న తనిఖీలు చేశారా? లేదా అని, అపుడు ఉన్న విధానం ఏంటి? ప్రస్తుతం ఉన్న విధానం ఏంటి? అని ప్రశ్నలు సంధించారు. అన్నింటికీ ఇఇ క్షుణ్ణంగా వివరించినట్లు సమాచారం. ఇఇతో పాటు మార్కెటింగ్ విభాగంలోని కొంతమంది సిబ్బందిని వివరాల అడిగి తెలుసుకున్నారు.

## 16 నుంచి ఒంటిపూట బడులు

అమరావతి బ్యూరో : రాష్ట్రంలో పాఠశాలలకు ఈ నెల 16వ తేది నుంచి ఒంటిపూట బడులు ప్రారంభం కానున్నాయి. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ వి విజయరామరాజు శుక్రవారం విడుదల చేశారు. అన్ని యాజమాన్యాల పాఠశాలలు ఉదయం 7.45 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పాఠశాలలు నిర్వహించాలని ఆదేశించారు. మధ్యాహ్న భోజన పథకం కొనసాగుతుందని పేర్కొన్నారు. పెరుగుతున్న ఎండల తీవ్రత దృష్ట్యా విద్యార్థుల రక్షణ కోసం ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.

## లక్ష కోట్లతో 'ఆర్థిక స్థిరీకరణ నిధి'

మొదటి పేజి తరువాయి

వేదికగా ఆమె మాట్లాడుతూ.. సుమారు రూ.2 లక్షల కోట్ల అదనపు నికర వ్యయం కోసం తమ ప్రభుత్వం పార్లమెంట్ అనుమతి కోరినట్లు వెల్లడించారు.ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తూనే ద్రవ్యలోటును నియంత్రణలో ఉంచుతామని ధీమా వ్యక్తం చేశారు. గత ఫిబ్రవరిలో అంచనా వేసినట్లుగా 2025- ఆర్థిక సంవత్సరానికి ద్రవ్యలోటును స్థూల జాతీయోత్పత్తిలో 4.4 శాతానికి పరిమితం చేస్తామని పునరుద్ఘాటించారు. అంతర్జాతీయంగా ఎదురయ్యే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నదని వెల్లడించారు. గతంలో దేశానికి ఇలాంటి ప్రత్యేక నిధి లేదని, కేవలం చమురు ధరల స్థిరీకరణ కోసం మాత్రమే కొన్ని నిధులు ఉండేవని గుర్తుచేశారు.

## చమురు, ఎల్పీజీ నిల్వల కొరత లేదు!

మొదటి పేజి తరువాయి

నిల్వలు తెప్పిస్తున్నామని వెల్లడించారు. వాహనాలకు సీఎన్జీ సరఫరాలో కోతలు ఉండవని స్పష్టం చేశారు.పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో భారత్‌కు ఇరాన్ ఊరటనిచ్చింది. ప్రపంచ ఇంధన రవాణాకు అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధి నుంచి భారత్‌కు రావాల్సిన రెండు ఎల్పీజీ నౌకలకు ఇరాన్ ప్రభు త్వం అనుమతులు మంజూరు చేసింది.

## విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలి

### విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే లక్ష్యం ప్రధానోపాధ్యాయుల సమావేశంలో జేసీ వెల్లడి



ప్రజాస్వామ్యం/పార్వతీపురం , మార్చి 13 : విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని జె.సి. యశ్వంత్ కుమార్ రెడ్డి గారు పిలుపునిచ్చారు. విద్యార్థులలో కనీస విద్యా సామర్థ్యాలను పెంపొందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. స్థానిక డీవీఎం ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయుల స్థాయీ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి జె.సి. ముఖ్యఅతిథిగా పాల్గొని, విద్యావ్యవస్థలో తీసుకురావాల్సిన మార్పులు, పాఠశాలల అభివృద్ధిపై దిశానిర్దేశం చేశారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం, 'నాడు-నేడు' పనుల పురోగతి, క్షేత్రస్థాయిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు వంటి పలు అంశాలపై సమీక్షించారు. రాబోయే వార్షిక పరీక్షల దృష్ట్యా విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని హెచ్.ఎం.లకు ఆదేశాలు జారీ చేశారు. పాఠశాలల్లో త్రాగునీరు, మరుగుదొడ్లు, పరిశుభ్రత విషయంలో ఎటువంటి రాజీ పడకూడదని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖాధికారి పి.బ్రహ్మాజీ రావు, మండల విద్యాశాఖాధికారులు, ప్రధానోపాధ్యాయులు మరియు విద్యా కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# అవంతి "అవెన్సిస్ 2కె26" యువజనోత్సవాలలో ఉప్పొంగిన ఉత్సాహం



తగరపువలస, ప్రజాస్వామ్యం

అవంతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ( అటానమస్ ), తగరపువలస కళాశాలలో "అవెన్సిస్ 2కె26" పేరిట రెండు రోజులు పాటు జరగనున్న జాతీయ యువజనోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాన్ని అవంతి విద్యా సంస్థల చైర్మన్ ముత్తంశెట్టి శ్రీనివాసరావు అతిథులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మన రాష్ట్రంలో అవంతి కళాశాలలకు ఒక ప్రత్యేకత ఉంది, ఎటువంటి కార్యక్రమమైనా ముందుగా ప్రవేశపెట్టేది అవంతి విద్యాసంస్థలలోనే, అవంతి విద్యాసంస్థలు ఎప్పుడు ట్రెండ్ ఫాలో అవ్వదు, ట్రెండ్ సెట్ చేస్తుందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న పేద విద్యార్థులకు కూడా సాంకేతిక విద్యను అందించాలని ఉద్దేశంతో అవంతి విద్యాసంస్థలు ఎప్పుడు ముందుంటాయని రాబోయే రోజుల్లో అవంతి విశ్వవిద్యాలయ ంముగా మార్చబోతున్నామని వివరించారు. విద్యార్థులను ఉద్దేశించి ముందుగా మీ తల్లిదండ్రులను ప్రేమించాలి, అలాగే చదువును ప్రేమించాలి, తరువాత చదువుకున్న విద్యాసంస్థను ప్రేమించాలి అలాగే మమ్మల్ని మీరు ప్రేమించాలని హితవు పలికారు. ప్రస్తుత ప్రపంచంలో సాంకేతికత పరిజ్ఞానం అంతా ఆర్టిఫిషయల్ ఇంటెలిజెన్స్ వైపు అడుగులు వేస్తుందని, మీరు కూడా ఆ రంగాలలో నైపుణ్యాన్ని సాధించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమములో మిస్టర్ జి. మురళీకృష్ణ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఫ్లూయెంట్ గ్రిడ్ లిమిటెడ్ మాట్లాడుతూ మన భారతదేశం వికసిత్ భారత్ కార్యక్రమము అలాగే రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు ద్వారా అభివృద్ధి చేపడుతుందని, ప్రస్తుతం సమాజంలో మారుతున్న పరిస్థితులు బట్టి మీ ఆలోచనలు ఉండాలని, సూచనలు చేశారు. ప్రొఫెసర్ డా. జి. జయసుమ, రిజిస్ట్రార్ జె.ఎన్.టి.యు. గురజాడ, విజయనగరం వికసిత్ భారత్ 2047 లక్ష్యంగా మన ప్రభుత్వం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలని లక్ష్యంతో ముందుకెళ్తుందని, ప్రస్తుత సాంకేతికత అభివృద్ధి అంతా డ్రోన్ టెక్నాలజీ, మిషన్ లెర్నింగ్, ఆర్టిఫిషయల్ ఇంటలిజెన్స్, క్వాంటమ్ కంప్యూటింగ్, పైతాన్, డేటా ఎనలిటిక్స్, ఫుల్ స్టాక్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, స్కిల్ డెవలప్మెంట్ కోర్సులు వలన చాలా ఉద్యోగ అవకాశాలు వున్నాయన్నారు. శ్రీధర్ కోసరాజు, ఎమ్.డి., నిమల్ సాఫ్ట్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ మన రాష్ట్రానికి గూగుల్, డేటా సెంటర్లు చాలా వస్తున్నాయి. ప్రస్తుతం ఆర్టిఫిషయల్ ఇంటలిజెన్స్ ఇప్పుడు అన్ని రంగాలలో కిలక పాత్ర పోషిస్తుందని, రానున్న రోజుల్లో మన రాష్ట్రానికి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో చాలా ఉద్యోగ అవకాశాలు వస్తున్నాయన్నారు. డా. పి.పి. లాల్ కృష్ణ, ఎమ్.డి. సీ.ఈ.ఓ., విశాఖ ఫార్మసిటీ లిమిటెడ్ మాట్లాడుతూ ప్రస్తుతము ఫార్మసీ రంగంలో చాలా అద్భుతమైన ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, ప్రస్తుత సమాజములో మనషి ఆరోగ్యముగా, సంతోషముగా జీవిస్తున్నారు అంటే ఫార్మాషిస్టు యొక్క గొప్పతనం అన్నారు. ఉషా నగిశెట్టి, ఇండియన్ బాక్సర్ మేజర్ ధ్యాన్ చంద్ అవార్డు గ్రహీత మాట్లాడారు. ఈ కార్యక్రమం లో క్రీడాకారులకు వివిధ రకాల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కళాశాల సిబ్బంది, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని సందడి చేసారు.

## అకాల మరణం చెందిన టిడిపి కార్యకర్త కుటుంబానికి రూ.5 లక్షల బీమా పరిహారం అందజేత



భీమునిపట్నం, ప్రజాస్వామ్యం

కష్టాల్లో ఉన్న కార్యకర్తలను ఆదుకోవడంలో తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ ఒక కుటుంబంలా అండగా ఉంటుందని భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు పునరుద్ఘాటించారు. ఆనందపురం మండలం, వెల్లంకి గ్రామ పంచాయతీ బొడ్డపాలెం గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త లక్ష్మణ రెడ్డి సాడి ఇటీవల అకాల మరణం చెందారు. వారి కుటుంబ పరిస్థితిని గమనించిన ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ప్రత్యేక చొరవ తీసుకుని, పార్టీ తరపున మంజూరైన రూ. 5 లక్షల ప్రమాద బీమా చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. లక్ష్మణ రెడ్డి పార్టీ కోసం చేసిన సేవలను ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్మరించుకున్నారు. కష్ట కాలంలో ఇంత త్వరగా స్పందించి సాయం అందించిన ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కు, పార్టీ అధినేత చంద్రబాబు, లోకేష్ లకు లక్ష్మణ రెడ్డి భర్త అరుణ కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు చిక్కాల విజయ బాబు, ఆనందపురం మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు కాకర వెంకట రమణ, సర్పంచ్ ఉప్పాడ లక్ష్మణరావు,మండల కార్యదర్శి సాడి ముత్యల రెడ్డ, స్థానిక టిడిపి నాయకులు బూస రాజు, యువ నాయకులు కాకర సురేష్ కుమార్, కొమ్ము రాజు, మురపాల లక్ష్మణ, యర్రం శెట్టి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# కవిరత్న మొల్లమాంబకు ఘన నివాళి

### జాయింట్ కలెక్టర్ - ఎస్.సేదు మాధవన్

ప్రజాస్వామ్యం / విజయనగరం:

కవిరత్న మొల్ల అసమాన ప్రజ్ఞావంతురాలని, ఆమె రచించిన రామాయణం నిత్యనూతమని పలువురు వక్తలు కొనియాడారు. కవియిత్రి మొల్లమాంబ జన్మదినోత్సవం సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.సేధు మాధవన్, డిఆర్ఓ సిహెచ్ సత్తిబాబు పాల్గొని మొల్ల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళర్పించారు ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, మొల్ల మాంబ తెలుగు సాహిత్యానికి చేసిన సేవలను, ఆమె జీవిత





చరిత్రను వివరించారు. చాలావరకు అచ్చతెలుగు పదాలతో గద్యరూపంలో సామాన్య ప్రజలకు అర్థం అయ్యేటట్టు ఆమె రామాయణాన్ని రచించారని చెప్పారు. ఆమె గొప్పదనాన్ని గుర్తించిన ఆనాటి రాజులు మొల్లమాంబకు కవిరత్న బిరుదును ఇచ్చి సత్కరించారని, ఆమె పాండిత్యం, అసమాన ప్రజ్ఞ నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా బి.సి సంక్షేమాధికారిణి జ్యోతిశ్రీ, సాంఘిక సంక్షేమశాఖ డిడి అన్నపూర్ణ, సహాయ బిసి సంక్షేమాధికారులు, వసతి గృహ సంక్షేమాధికారులు, కుమ్మరి, శాలివాహన సంఘ నాయకులు ఆర్.శ్రీనివాసరావు, కె.రమణ, బి.అప్పలస్వామి, అంబటి శ్రీనివాసరావు, ఎన్.రామారావు, ఎస్.వెంకటరమణమూర్తి, పి.వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# అక్షరాంధ్ర పరీక్షకు 99 శాతం హాజరయ్యేలా చూడాలి

### జిల్లా కలెక్టర్ - ఎస్.రాంసుందర్ రెడ్డి

ప్రజాస్వామ్యం / విజయనగరం:

ఈ నెల 15 న నిర్వహించే అక్షరాంధ్ర ఫైనల్ పరీక్షకు 99 శాతం హాజరయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి తెలిపారు. అలాగే హాజరైన వారంతా పాస్ కావాలని అన్నారు. శుక్రవారం కలెక్టర్ సంబంధిత అధికారులతో టి.సి ద్వారా పరీక్ష ఏర్పాట్ల పై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా లో 1లక్ష 10 వేల మంది ని అక్షరాంధ్ర క్రింద గుర్తించామని, వీరందరూ అక్షరాస్యులుగా మారాలని తెలిపారు. డి.ఆర్.డి.ఏ, మెప్మా, డ్వామా, .డి.ఈ.ఓ, ఐ.సి.డి.ఎస్ శాఖల అధికారులు వర్క్ పరిధిలోనున్న సిబ్బంది తో పరీక్ష విజవంతం అయ్యేలా చూడాలన్నారు. పరీక్షా పత్రాల మూల్యాంకనం అనంతరం వారి మార్కు లను యాప్ ద్వారా ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. సచివాలయంలో పని చేస్తున్న వెల్ఫేర్ అసిస్టెంట్లు ఆదివారం పరీక్ష పూర్తి కాగానే సోమ, మంగళవారాల్లో వారికి వచ్చిన మార్కు లను అప్లోడ్ చేయాలన్నారు. ఉపాధ్యాయులతో పాటు అవసరమైన చోట అంగన్వాడీ కార్యకర్తలను కూడా పరీక్ష నిర్వహణ బాధ్యత చూడాలని కలెక్టర్ స్పష్టం చేశారు.



10వ తరగతిలో శత శాతం పాస్ కావాలి::

ఈ ఏడాది 10 వ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులంతా పాస్ కావాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ల సదస్సు లో మన జిల్లా తరపున ముఖ్యమంత్రే శత శాతం ఫలితాలు సాధిస్తామని ప్రకటించారని, వారి నమ్మకాన్ని మనం నిజం చేయాలని , ప్రత్యేక అధికారులు విద్యార్థులను ఆ దిశగా సన్నద్ధం చేయాలని తెలిపారు.ల

## హ్యాండ్‌బాల్ పోటీలకు గీతం విద్యార్థులు ఎంపిక



భీమునిపట్నం, ప్రజాస్వామ్యం

అంతర్ విశ్వ విద్యాలయాల పురుషుల హ్యాండ్‌బాల్ పోటీలకు గీతం విద్యార్థులను శుక్రవారం ఎంపిక చేసారు. ఈ పోటీలు ఏఐయు ఆధ్వర్యంలో తమిళనాడు లోని వి.ఐ.టి విశ్వవిద్యాలయం (వెల్లూరు) లో ఈ నెల 17వ తేదీ నుంచి 21 వరకు జరగనున్నాయి. గీతం హ్యాండ్‌బాల్ జట్టు కెప్టెన్‌గా టి.జి. రాఘువేంద్ర రెడ్డి వ్యవహరిస్తారని, జట్టు సభ్యులుగా ఎస్.స్నేహిత్, కె.కార్తికేయ, డి.రాజు, హేమంత్ వెలగపూడి, జి.అమితఆర్య, రాయుడు సోమిషెట్టి, కె.జయషుక్, స్వరూప్ నారాయన్ సాహు, సిహెచ్. ఉజ్వలకుమార్, యు.రామచరణ్, పవన్‌కుమార్, వి.జ్ఞాన్‌సాయి చరణ్, ఎమ్.రవికిరణ్, ఎల్.భానుతేజ వ్యవహరిస్తారని జట్టు మనేజర్‌గా గీతం క్రీడా విభాగం డిప్యూటీ డైరక్టర్ ఎన్. శ్రీనివాస్ ఉంటారని గీతం కేంపస్ లైఫ్ అసోసియేట్ డీన్ అరుణ్ కార్తీక్ తెలిపారు. శుక్రవారం జరిగిన ఈ జట్టు ఎంపికను గీతం క్రీడా విభాగం సీనియర్ మేనేజర్ కె.తపశ్వి హాజరై క్రీడాకారులను అభినందించారు.

### ఉంగరాలు జట్టు ఉన్న అందగత్తివే అనే

# జానపద సాంగ్ ను లాంచ్ చేసిన సిరమ్మ

(ప్రజాస్వామ్యం) విజయనగరం మార్చి 13 :

విజయనగరం లోని ధర్మపురి నందు సిరిసహస్ర నిలయం లో ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త గా!! శ్రీ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) గారి కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ శుక్రవారం నాడు జొన్నాడ క్రియేషన్స్ వారి ఫ్యాన్ ఇండియా ఆల్బమ్ (4 భాషల్లో) ఉంగరాలు






జట్టు ఉన్న అందగత్తివే జానపద సాంగ్ ను లాంచ్ చేసారు. ఈ కార్యక్రమంలో కె. వి.సూర్య నారాయణరాజు(పులిరాజు) గారు, వర్రి నరసింహమూర్తి, రేగాన శ్రీనివాసరావు, చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షులు తోట వాసు, ఈ యూనిట్ సాంగ్ లో నటించిన హీరో జొన్నాడ రమేష్, కొరియోగ్రఫీ చరణ్ మాస్టర్, సింగర్ ఽ రైటర్ అనిల్ కుమార్, యూట్యూబ్ చానెల్ లక్ష్మణ్ (రేలారే రేలా) తదితరులు పాల్గొన్నారు.

### కలిగొట్ల ఫౌండేషన్

## ఆధ్వర్యంలో రంజాన్ తోఫా పంపిణీ



భీమునిపట్నం, ప్రజాస్వామ్యం కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రంజాన్ పర్వదినం సందర్భముగా భీమిలి జామియా మసీదు నందు ప్రతీ సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా 25 పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫాను శుక్రవారం పంపిణీ చేసినట్లు ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరాం తెలియచేసారు. నెలకు సరపడా నిత్యావసరాలు అయిన బియ్యం, పంచదార, సేమియా, కందిపప్పు, గోధుమ పిండి, ఆయిల్ ప్యాకెట్, జీడిపప్పు, కిస్మిస్, నెయ్యి, సబ్బులు తదితర నిత్యావసర వస్తువులు ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ్ చేతుల మీదుగా పంపిణీ చేసారు. ఈ కార్యక్రమం లో జామియా మసీద్ ముస్లిం మత పెద్దలు, ఎండీ తాజుద్దీన్, ఎండీ వారిష్, షైక్ సుభాని, ఎండీ మూషా మరియు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

### ఖరీఫ్ కి సంబంధించి ఈ పంట సంబంధించి

# గ్రామ సభలు నిర్వహించిన ఏ ఓ అనురాధ



ప్రజాస్వామ్యం /పాచిపెంట/ మన్యం జిల్లా.. మార్చి13:

ఈరోజు పాచిపెంట మండలం పరిధిలోని అన్ని రైతు సేవ కేంద్రాల్లో ఖరీఫ్ కి సంబంధించి ఈ పంట యొక్క గ్రామ సభలు నిర్వహించి మరియు ఈ పంట రైతులు యొక్క జాబితాను సామాజిక తనిఖీ నిమిత్తం ఈరోజు రైతు సేవ కేంద్రంలో పొందుపరచడం జరిగింది. అలాగే పాచిపెంట మండలం మాతుమూరు రైతు సేవ కేంద్రంలో సాలూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీముఖి సూర్యనారాయణ గారు ఆధ్వర్యంలో భూసార నమూనా పత్రాలు (సాయిల్ హెల్త్ కార్డ్స్ )మరియు శత శాతం సబ్సిడీతో ముడి జింకు (బేసన్ అప్లికేషన్) రైతు సోదరులకు పంపిణీ చేయడం జరిగినది. అలాగే శతశాతం సబ్సిడీతో వేప పిండిని గిరిజన రైతులకు పంపిణీ చేయడం జరిగినది. అలాగే మండల వ్యవసాయ అధికారి అనురాధ గారు మాట్లాడుతూ వ్యవసాయ శాఖ వారు పంపిణీ చేసిన భూసార నమూనా పత్రాల ఫలితాల ఆధారంగా (సాయిల్ హెల్త్ కార్డ్స్ రిజల్ట్స్) ఆధారంగా రైతులు తమ పొలాల్లో ఎరువుల యాజమాన్యాన్ని పాటించవలసిందిగా కోరడమైనది . అలాగే జింక్ సల్ఫేట్ మరియు వేప పిండిని రైతులు తమ పొలంలో చల్లి అధిక దిగుబడులు పొందగలరు అని కోరడమైనది ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అనురాధ గారు, మాతుమూరు గ్రామ వ్యవసాయ సహాయకులు కే. గోపాలకృష్ణ మరియు రైతు సోదరులు పాల్గొన్నారు.

### భీమిలి గ్రామదేవత నూకాలమ్మ

# ఉత్సవాల గోడ పత్రిక ను ఆవిష్కరించిన గంటా

భీమునిపట్నం, ప్రజాస్వామ్యం



భీమిలి గ్రామ దేవత నూకాలమ్మ ఉత్సవాలు ఈ నెల 17వ తేదీ నుండి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్నారు. దీనికి సంబంధించిన గోడ పత్రిక ను భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు శుక్రవారం ఆయన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు నూకాలమ్మ ఉత్సవాలలో పాల్గొంటారు కానుక భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఉత్సవ్ కమిటీకి సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు విజయ్ బాబు, ఉత్సవ కమిటీ సభ్యులు మారోజు సత్య ప్రసాదరావు ( గొల్లబాబు), శిల్లా కరుణాకర్ రెడ్డి, గంటా నూకరాజు, గాడు యశ్వంత్ కుమార్, వుసిరికల తాతాజీ, రెండో వార్డు కార్పొరేటర్ గాడు చిన్ని కుమారి లక్ష్మి, మైలపల్లి షణ్ముఖరావు, గొలగాని నరేంద్ర, వాసుపల్లి కొండబాబు, కనకల అప్పలనాయుడు, కంచర్ల కామేష్, అర్థపాక గురునాథ్,రాంభుక్త ప్రభాకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

### పొదుపు ,భీమా పథకాలను
## విస్తృతంగా ప్రచారం చేయాలి

**---- పోస్ట్ ఆఫీస్ పథకాలు ప్రతి ఇంటికి చేరే విధంగా సిబ్బంది అహర్నిశలు కృషి చేయాలి.**

**డైరెక్టర్ ఆఫ్ పోస్టల్ సర్వీసెస్ - సంతోష్ నేత కైరంకొండ**





ప్రజాస్వామ్యం - గజపతినగరం/ (విజయనగరం) : పోస్ట్ ఆఫీస్ పొదుపు , భీమా కు సంబంధించిన పోస్టల్ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకు వెళ్ళాలని ఆంధ్రప్రదేశ్ పోస్టల్ సర్కిల్ డైరెక్టర్ ఆఫ్ పోస్టల్ సర్వీసెస్ (డి పి ఎస్) సంతోష్ నేత కైరంకొండ తపాలా శాఖ ఉద్యోగులకు సూచనలు చేశారు. విజయనగరం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం నాడు సూపరింటెండెంట్ శ్రీనివాస్ అధ్యక్షతన ఈ ఆర్థిక సంవత్సరంలో డివిజన్ పరిధిలో చేసిన పొదుపు పథకాల పై సమీక్ష సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ , పోస్ట్ ఆఫీసు పథకాలు ప్రతి ఇంటికి చేరే విధంగా సిబ్బంది అహర్నిశలు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా పొదుపు,భీమా విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి ఆయన బహుమతులు అందజేశారు.గజపతినగరం సబ్ డివిజన్ నుంచి ఇన్స్పెక్టర్ ఉపేంద్ర ,నరవ, లోగిస,ఇప్పలవలస, కుంటినివలస, భూదేవిపేట, తుమ్మికాపల్లి,గరుగుబిల్లి బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ లు అవార్డ్ లు అందుకున్నారు .ఈ కార్యక్రమంలో సహాయ సూపరింటెండెంట్ జి.వి.రమణారావు,సబ్ డివిజన్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ మూడో విడత పంపిణీ

### రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, ఉద్యాన పంటల వైపు మళ్ళాలి జిల్లా కలెక్టర్ - ఎస్. రాంసుందర్ రెడ్డి

**ప్రజాస్వామ్యం - బొబ్బిలి/విజయనగరం:** రైతుల ఆదాయం పెంచడం కోసం ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి తెలిపారు. బొబ్బిలి ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో గురువారం నిర్వహించిన అన్నదాత సుఖీభవ మూడో విడత నిధుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ క్రింద జిల్లాలో 2,27,700 మంది రైతు కుటుంబాలకు రూ.127.63 కోట్లు వారి బ్యాంకు ఖాతాల్లో జమ అవుతున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రైతుల అభివృద్ధి, వ్యవసాయంలో కొత్త ఆవిష్కరణల అమలు పై ప్రత్యేక దృష్టి పెట్టారని తెలిపారు. జిల్లాలో ఇప్పటికీ చాలా మంది రైతులు సంప్రదాయ పద్ధతిలో వరి సాగుపైనే ఆధారపడుతున్నారని పేర్కొన్నారు. అయితే రైతులు కూరగాయలు, పండ్ల తోటలు వంటి ఉద్యాన పంటల వైపు మళ్లితే ఎక్కువ ఆదాయం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ సంవత్సరంలో జిల్లాలో ఉద్యాన సాగును మరింత విస్తరించేందుకు లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఖరీఫ్ సీజన్‌లో సుమారు 6000 ఎకరాలను ఉద్యాన పంటల సాగులోకి మార్చేందుకు ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు. రైతులకు అవసరమైన బోర్‌వెల్లు, విద్యుత్ కనెక్షన్లు, రుణ సదుపాయాలు వంటి మౌలిక సదుపాయాలను ప్రభుత్వం ద్వారా అందిస్తామని తెలిపార రైతులు సహజ పద్ధతిలో పండించిన పంటలకు పట్టణ ప్రాంతాల్లో మంచి డిమాండ్ ఉందని తెలిపారు. రైతుల పంటలను వినియోగదారులతో అనుసంధానం చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. రిలయన్స్ ఫ్రెష్ వంటి సంస్థలతో పాటు ఇతర మార్కెట్ వ్యవస్థల ద్వారా రైతులకు మార్కెట్ లింకేజీలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ూ×) రైతులకు ఎంతో సహాయకారిగా ఉంటుందన్నారు.రైతులు ఒకే



ఉద్యాన పంటపై ఆధారపడకుండా నాలుగైదు రకాల పంటలు సాగు చేయడం ద్వారా ధరలు మారినా ఆదాయం స్థిరంగా పొందే అవకాశం ఉంటుందని సూచించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే బేబీ నాయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం ద్వారా ప్రతి రైతు కుటుంబానికి సంవత్సరానికి రూ.20వేలు అందించాలనే సంకల్పాన్ని ప్రభుత్వం నిలబెట్టుకుందన్నారు. మూడో విడతగా బొబ్బిలి నియోజకవర్గం లో 35,054 మంది రైతు కుటుంబాలకు రూ.20. 30 కోట్లు వారి బ్యాంకు ఖాతాల్లో జమ అవుతున్నట్లు తెలిపారురాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యవసాయ రంగ అభివృద్ధిపై నిరంతరం సమీక్షలు నిర్వహిస్తూ రైతులకు ప్రయోజనం చేకూరే కార్యక్రమాలను అమలు చేస్తున్నారని అన్నారు. కొత్త సాంకేతికతలు, ఆధునిక పద్ధతులను రైతులకు అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.మహారాష్ట్ర రాష్ట్రంలో విజయవంతమైన వ్యవసాయ సాంకేతికతలను అధ్యయనం చేసి వాటిని ఆంధ్రప్రదేశ్‌లో కూడా



అమలు చేయడానికి వ్యవసాయ శాఖ అధికారులు త్వరలో అక్కడికి వెళ్లనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బొబ్బిలి నుండి అభ్యుదయ రైతులను ఎంపిక చేసి స్వంత ఖర్చులతో బారామతి పంపిస్తానని ఎమ్మెల్యే చెప్పారఈ కొత్త పద్ధతులు అమలు చేయడం ద్వారా రైతుల దిగుబడులు గణనీయంగా పెరిగే అవకాశం ఉందని, ఇది రైతాంగానికి గేమ్‌చేంజర్‌గా మారుతుందని అన్నారు. బొబ్బిలి నియోజకవర్గంలో కూడా రైతులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆధునిక వ్యవసాయం, ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారముందుగా కలెక్టర్, ఎమ్మెల్యే సోలార్ పవర్ ద్వారా పనిచేసే నీటి మోటార్లు, ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటలను, విత్తనాలు తిలకించారు. సభలో ఏర్పాటు చేసిన ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రి లైవ్ కార్యక్రమం తిలకించారుఈ కార్యక్రమంలో బుడా చైర్మన్ టి. లక్ష్మునాయుడు, మునిసిపల్ ఛైర్పర్సన్ ఆర్ శరత్ బాబు, జిల్లా వ్యవసాయ అధికారి విటి రామారావు, జిల్లా ఉద్యాన అధికారి చిట్టిబాబు, పలువురు ప్రజాప్రతినిధులు, వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన పాంచాలి సర్పంచ్ గూడుపు యుగంధర్

**ప్రజాస్వామ్యం/పాచిపెంట/ మన్యం జిల్లా.. మార్చి 13:** ఈరోజు జిల్లా కలెక్టర్ చీ. ప్రభాకర్ రెడ్డి గారి ఆదేశాల మేరకు పాంచాలి పంచాయితీలో పాంచాలి సర్పంచ్ గూడుపు యుగంధర్ ఆధ్వర్యంలో మెయిన్ రోడ్ లో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎండలు వేడి ఎక్కువగా ఉన్నందున ప్రజలు వడగల్పు వల్ల ఇబ్బంది పడకుండా అందుబాటులో త్రాగునీరు, మజ్జిగను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమం పలువురు యువత సహాయ, సహకారం అందించినట్లు సర్పంచ్ గూడుపు యుగంధర్ తెలిపారు.




## ఆజూరు పంచాయతీలో చలివేంద్రాన్ని ప్రారంభించిన స్పెషల్ ఆఫీసర్ రాధాకృష్ణ

**ప్రజాస్వామ్యం/పాచిపెంట/ మన్యం జిల్లా.. మార్చి 13:** ఈరోజు జిల్లా కలెక్టర్ చీ. ప్రభాకర్ రెడ్డి గారి ఆదేశాల మేరకు ఆజూరు పంచాయితీలో స్పెషల్ ఆఫీసర్ రాధాకృష్ణ చేతుల మీదుగా చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈరోజు డ్రై డే ఫ్రైడే కార్యక్రమాన్ని హాజరు పంచాయతీలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ రాధాకృష్ణ మాట్లాడుతూ ఎండలు తీవ్రత దృశ్య ఏ ఒక్కరు మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు బయటకు రావద్దని వడగల్పులు ఎక్కువగా ఉన్నందున జాగ్రత్త వహించవలసిందని అక్కడ ప్రజలను కోరారు. ఈ యొక్క కార్యక్రమంలోఎంపీడీవో




బీవిజే పాత్రు, డిప్యూటీ ఎంపీడీవో మల్లేశ్వరరావు ఐ సి డీ ఎస్ పి ఓ అనంతలక్ష్మి పంచాయతీ కార్యదర్శి సచివాల సిబ్బంది ఆరోగ్య సిబ్బంది హాజరయ్యారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**రైతులు సుభిక్షంగా ఉంటేనే రాష్టం అభివృద్ధి చెందుతుంది**

**జిల్లాలో రూ. 71కోట్లు**

**అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ నిధులు జమ**

**జిల్లా జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి**

**ప్రజాస్వామ్యం/పార్వతీపురం, మార్చి 13 :** రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వ ధ్యేయమని, రైతులు సుభిక్షంగా ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. అందులో భాగంగానే 'అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్' పథకం కింద మూడవ విడత నిధులను ప్రభుత్వం విడుదల చేసిందని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ ఆర్థిక సాయాన్ని కేవలం దైనందిన అవసరాలకే కాకుండా, వ్యవసాయ భూముల అభివృద్ధికి, పెట్టుబడికి వినియోగించుకోవాలని కోరారు. పార్వతీపురం నియోజకవర్గ స్థాయి అన్నదాత సుఖీభవ నిధులు విడుదల కార్యక్రమం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బలిజిపేట మండలం వెంగాపురంలో శుక్ర వారం జరిగింది. ఈ కార్యక్రమానికి జేసీ ముఖ్య అతిథిగా పాల్గొని నిధులను రైతుల ఖాతాల్లోకి నేరుగా జమ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని సుమారు 1,22,000 మంది రైతులకు దాదాపు 71 కోట్ల రూపాయలను నేరుగా వారి ఖాతాల్లోకి జమ చేయడం జరిగిందని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మూడు విడతల్లో కలిపి జిల్లా రైతులకు మొత్తం 210 కోట్ల రూపాయల నగదును ప్రభుత్వం అందజేసిన సంగతిని జేసీ గుర్తుచేశారు. సాగులో ఖర్చును తగ్గించి, దిగుబడి



పెంచేందుకు డ్రోన్ల ద్వారా నానో యూరియా పిచికారీ వంటి ఆధునిక పద్ధతులను రైతులు అలవర్చుకోవాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా సాంకేతికత వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నారని గుర్తుచేశారు. 40-50 మంది రైతులు బృందాలుగా ఏర్పడి ఉమ్మడిగా పనులు చేసుకుంటే, ప్రభుత్వ రాయితీలను పొందడంతో పాటు దీర్ఘకాలికంగా ఆదాయం పెరుగుతుందని సూచించారు. అనంతరం పార్వతీపురం నియోజకవర్గ పరిధిలోని 25,807 మంది రైతులకు రూ. 14.99 కోట్ల నమూన చెక్కును రైతులకు జేసీ అందజేశారు. నియోజక వర్గ స్థాయిలో జరిగే ఈ కార్యక్రమం ద్వారా పాలకొండలో 33,107 మంది రైతుల ఖాతాల్లో రూ.19.24 కోట్లు, కురుపాం నియోజకవర్గంలోని 39,084 మంది రైతులకు రూ.22.71 కోట్లు, సాలూరు నియోజకవర్గంలోని 24,262 మంది రైతుల ఖాతాల్లో



రూ. 14.10 కోట్లు వెరసి జిల్లావ్యాప్తంగా 1,22,260 మంది రైతుల ఖాతాల్లో రూ.71.03 కోట్ల నిధులను జమ చేస్తున్నట్లు జేసీ వివరించారు. అనంతరం ఎల్పీజీ సిలిండర్ల సరఫరాపై మాట్లాడుతూ.. జిల్లాలో ఎల్పీజీ సిలిండర్ల కొరత లేదని, ఎవరూ వదంతులను నమ్మవద్దని జేసీ స్పష్టం చేశారు. విశాఖపట్నం నుండి నిత్యం సరఫరా జరుగుతోందని, అవసరమున్నప్పుడు మాత్రమే బుక్ చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు జి.మురళి, వేణునాయుడు మాజీ ఎంపీపీ బి.రవి, మజ్జి అప్పారావు అరకు పార్లమెంటరీ అధ్యక్షులు, వ్యవసాయ శాఖ జెడీ సత్యవతి, సర్పంచ్ జి.అమ్మడమ్మ, ఇతర ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, పెద్దసంఖ్యలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

## లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీరు అందించే విధంగా చర్యలు చేపట్టాలి



**ప్రజాస్వామ్యం/ సాలూరు/మన్యం జిల్లా.. మార్చి13:** పెద్దగడ్డ జలాశయం ఐ జు జి. శ్రీనివాసరావు, జీ జు కే. మోహన్ రావు లతో మాట్లాడుతున్న. రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఎం కృష్ణమూర్తి. కేశలి సర్పంచ్ ప్రతినిధి సత్తారపు రాము పెద్ద గడ్డ జలాశయం ఎడమ కాలువ పోరాట సాధన కమిటీ నాయకులు కోరాడ ఈశ్వరరావు. ఈ సందర్భంగా డిఈ శ్రీనివాసరావు గారితో రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఎం కృష్ణమూర్తి గారు మాట్లాడుతూ. పెద్దగడ్డ జలాశయం వద్ద లిఫ్ట్ ఛానల్ ఇరిగేషన్ ద్వారా సాగునీరు అందించే విధంగా చర్యలు చేపట్టాలని దానికి సంబంధించి సిబ్బంది కొరత పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని పెద్దగడ్డ జలాశయం ప్రాజెక్టు వద్ద నైట్ వాచ్మెన్ నియమించాలని పిల్ల కాలువలు పూడికలు తీసేందుకు తగిన చర్యలు చేపట్టాలని దీనిపైన త్వరలో కలెక్టర్ గారిని కలిసి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని అన్నారు. సాలూరు పెద్దగడ్డ జలాశయం డీఈ కార్యాలయం వద్ద డీఈ శ్రీనివాసరావుతో కలసి మాట్లాడుతున్న రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఎం కృష్ణమూర్తి.

## హక్కులను ప్రశ్నించినప్పుడే వినియోగదారుడికి న్యాయం

**జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ రెడ్డి**

**ప్రజాస్వామ్యం/?పార్వతీపురం, మార్చి 13:** వినియోగదారులు తమకు జరుగుతున్న అన్యాయంపై గళమెత్తినప్పుడే ఆశించిన న్యాయం లభిస్తుందని జిల్లా జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా స్థానిక కలెక్టరేట్ పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వినియోగదారులకు ప్రభుత్వం కల్పించిన హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు.కొనుగోలు చేసే ప్రతి వస్తువుపై నిర్దేశించిన బరువు, కాల పరిమితి (జుఞజూఱతీఎ ఋష్వ), మరియు ఎం.ఆర్.పి (వీ౯్రా) విలువలను తప్పనిసరిగా తనిఖీ చేయాలి. వస్తువు ధరలో అన్ని రకాల పన్నులు కలిపే ఎం.ఆర్.పిని నిర్ణయిస్తారని,



అంతకంటే ఎక్కువ వసూలు చేయడం చట్టవిరుద్ధమని ఆయన స్పష్టం చేశారు. కొన్న ప్రతి వస్తువుకు రసీదు తీసుకోవడం వినియోగదారుడి ప్రాథమిక బాధ్యత అని, అది భవిష్యత్తులో ఏదైనా అన్యాయం జరిగితే ఫిర్యాదు చేయడానికి ప్రధాన ఆయుధంగా పనిచేస్తుందని తెలిపారు. ప్రస్తుతం సాంకేతికత అందుబాటులోకి వచ్చిందని, వినియోగదారులు తమ సమస్యలను ఆన్‌లైన్ ద్వారా లేదా ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాల ద్వారా కూడా అధికారుల దృష్టికి తీసుకురావచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి బి.అశోక్, డాక్టర్ జగన్మోహన్ రావు, లీగల్ అడ్వైజర్ టి. జోగారావు వివిధ పాఠశాలల విద్యార్థులు మరియు సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థులకు వినియోగదారుల చట్టాలపై అవగాహన కల్పిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## పొట్టి శ్రీరాములు జీవిత విశేషాలు పై వ్యాసరచన,వక్తృత్వ పోటీలు

**ప్రజాస్వామ్యం, విజయనగరం**

ఈ నెల 16వ తేదీన తెలుగు భాషా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు 125వ జయంతి ఉత్సవ వేడుకలు మోతీమహల్‌లో ఏర్పాటు చేశారు .ఈ నేపథ్యంలో మహారాజా అటానమస్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం సాంబశివరావు ఆదేశాల మేరకు కళాశాలలో జరిగిన వ్యాసరచన ,వక్తృత్వ పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. తెలుగు విభాగపు అధిపతి డాక్టర్ ఎన్ సూర్యకాంతి ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలలో విజేతలకు 16వ తేదీన బహుమతి ప్రదానం ఉంటుందని తెలుగు భాషా పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు సముద్రాల గురు ప్రసాద్ తెలిపారు.తెలుగు విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ పి శార్వాణి ,జి. విజయభాస్కరరావు ,సిహెచ్ చేతి నాయుడు పోటీలను పర్యవేక్షించారు




EDITED PRINTED, PUBLISHED AND OWNED BY M. SIVAKUMAR, PRAJA SWAMYAM TELUGU DAILY, PLOT NO 138 PAVANI NAGAR, CANTONMENT, VIZIANAGARAM-535003. (AP) PRINTED AT JAYAM GRAPHICS, OFF-SETPRINTERS, PLOT NO. 138, PAVANI NAGAR, CANTONMENT. VIZIANAGARAM 535003, (AP)
Cell 97032 07611, E-mail pldnewsvzm@gmail.com. RNI No. APTEL/2008/24928 Poster Regd. No. VZM/22/2020-2022